
ముషీరాబాద్ బాపూజీనగర్‌లో గణనాథునికి పూజలు చేసిన ఎమ్మెల్యే ముఠా గోపాల్, శ్రీకాంత్, శ్రీధర్‌రెడ్డి, అరుణ్


వివేక్‌నగర్‌లో వినాయకుడికి పూజలు చేసిన బీజేపీ ఓబీసీమోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా.కె.లక్ష్మణ్


నల్లకుంటలోని ఇందిరానగర్‌లోని భారీ గణనాథుడికి పూజలు చేసిన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, నిర్వాహకులు


కాచిగూడలో రాఘవేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని వినాయక మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


హౌసింగ్ బోర్డు కాలనీ పార్కులోని వినాయకుడికి ప్రత్యేకపూజలు చేస్తున్న డీజీపీ జితేందర్ కుమార్, దిడ్డిరాంబాబు తదితరులు

గజానన ప్రణామం

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లోని మండపాల్లోని గజానన విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు చేస్తున్నారు. 8వ రోజైన బుధవారం కూడా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణేష్ విగ్రహానికి ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ప్రత్యేక పూజలు చేశారు. కవాడిగూడ, చిక్కడపల్లి, ముషీరాబాద్, గోల్నాక, బర్కత్‌పుర, రాంనగర్, నల్లకుంట, అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పుర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలకు భక్తులు, మండప నిర్వాహకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తదితర పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద అన్నదానకార్యక్రమాలను నిర్వహించారు.

- ముషీరాబాద్/ అంబర్‌పేట నియోజకవర్గాల జోన్‌బృందం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి)


పార్శీగుట్ట బద్దిపోచమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద అన్నదానంలో కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్


భోలక్‌పూర్‌లో గణనాథునికి పూజలు చేసిన ముషీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పి.శ్రీధర్‌చారి, జి.రాజు, గోవింద్


రత్నానగర్‌లోని మండపం వద్ద తండు నరేష్‌గౌడ్, లాలయ్యగౌడ్, చైతన్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్లు యాకర అమృత, దూసరిలావణ్య శ్రీనివాస్‌గౌడ్ తదితరులు


గోల్నాక డివిజన్ వీరన్న గుట్ట పీకర్‌సెక్షన్ కాలనీలోని గణేష్ మండపం వద్ద ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను అందజేస్తున్న బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు తదితరులు


రాంనగర్‌లోని చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి పూజలో పాల్గొన్న అడిక్‌మెట్ కార్పొరేటర్ సునీతాప్రకాష్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎం.నాగేష్ ముదిరాజ్, నిర్వాహకులు


టీఆర్‌టీ కాలనీలో పవన పుత్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు


ముషీరాబాద్ గంగపుత్రకాలనీలో గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడ్ల హరిబాబుయాదవ్, నాయకులు


కాచిగూడలో గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి తదితరులు - రాంనగర్, ఆంధ్రజ్యోతి


చిక్కడపల్లి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణపతి వద్ద లక్ష్మిగణపతి హోమంలో పాల్గొన్న టీడీపీ మాజీ కార్పొరేటర్ పి.బాల్‌రాజ్‌గౌడ్, నిర్వాహకులు


భోలక్‌పూర్‌లో గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు జైసింహ, డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, నాయకులు ఉమాకాంత్, కృష్ణ


కాచిగూడలోని వినాయక విగ్రహం వద్ద పూజలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యకిషన్‌రెడ్డి, కార్పొరేటర్ కన్నె ఉమాదేవి తదితరులు


శక్తియూత్ అసోసియేషన్ ముషీరాబాద్‌లోని భారీ గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగేష్ ముదిరాజ్, అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, మధు


ఖైరతాబాద్‌లోని భారీ విఘ్నేశ్వరునికి పూజలు చేసిన బీఆర్ఎస్ ముషీరాబాద్ నాయకులు తలారి శ్రీకాంత్‌ముదిరాజ్, నరేష్, బీజేపీ నాయకులు కంచి ముదిరాజ్, అనిల్‌కుమార్, గిరి


గణేష్ నిమజ్జనం సందర్భంగా ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన పోలీసుల ఫ్లాగ్‌మార్చ్‌లో చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్‌కుమార్, ముషీరాబాద్ సీఐ జి.రాంబాబు, డీఐ, ఎస్ఐలు, సిబ్బంది


అశోక్‌నగర్ గజానంద్ అసోసియేషన్ వినాయకమండపంలో పూజలు నిర్వహిస్తున్న సెంట్రల్‌జోన్ డీసీపీ శిల్పావల్లి, చిట్టబోయిన ప్రభాకర్‌యాదవ్, ఏసీపీ రమేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్‌లు రాజునాయక్, రాంబాబు, ఎస్ఐ మౌనిక


చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలు, నిర్వహించిన బీఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మెన్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకుడు గంగం రవి తదితరులు

ఎన్‌టీఆర్ స్టేడియంలో నిమజ్జన ఏర్పాట్లు

కవాడిగూడ , సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పూజలందుకున్న గణనాథులను నిమజ్జనం చేయడానికి జీహెచ్ఎంసీ సర్కిల్ 15 ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ స్టేడియంలో అన్ని ఏర్పాట్లుచేశారు. ఒక ఫీటు నుంచి మూడు ఫీట్ల వినాయకులను నిమజ్జనం చేయడానికి రెండు బేబీ పాండ్స్‌ను రెండు క్రేన్ల ఏర్పాటు చేశారు. మరోవైపు ఆరు ఫీట్ల వినాయకులను నిమజ్జనం చేయడానికి కూడా నీటికొలనులను, మరో రెండు క్రేన్ల ఏర్పాటు చేశారు. ఈ మేరకు సర్కిల్ 15 డీఎంసీ రామానుజులు సూచించారు.

ఎస్‌బీఐ కాలనీ గణనాథుని లడ్డూ రూ.85,100


ఎస్‌బీఐ కాలనీలో గణనాథుని లడ్డూను వేలం పాటలో దక్కించుకున్న రాధాకృష్ణ, హరినాథ్‌గౌడ్ సోదరులు

ముషీరాబాద్, సెప్టెంబర్ 3 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ డివిజన్ ఎస్‌బీఐ కాలనీలో ప్రవీషా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూను బుధవారం వేలం వేశారు. లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున పోటీ పడ్డారు. స్థానికులు రాధాకృష్ణ, హరినాథ్‌గౌడ్ సోదరులు రూ.85,100కు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారిని అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్‌గౌడ్ సన్మానించి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం గణపతి విగ్రహాన్ని నిమజ్జనానికి ఊరేగింపుగా తరలించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రంగనాథ్, సాయిప్రదీప్, అభినవ్‌సాయి, ప్రణీత్‌గౌడ్, విష్ణు, శైలు, హన్సిక, మంజునాథ్, సాయికిరణ్, మిట్టు తదితరులు పాల్గొన్నారు.

వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి


ఫ్లాగ్ మార్కెట్ నిర్వహిస్తున్న ఈస్ట్‌జోన్ డీసీపీ, అడిషనల్ డీసీపీ

బర్కత్‌పుర: మిలాద్ ఉన్ నబీ, వినాయక వేడుకల నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని తూర్పు మండలం డీసీపీ డాక్టర్ బాలస్వామి అన్నారు. నగర పోలీసు కమిషనర్ సీవీ.ఆనంద్ ఆదేశాలకు అనుగుణంగా వినాయక నవరాత్రి వేడుకలు, మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు అఫ్జల్‌గంజ్ నుంచి ప్రారంభమైన ఈ ఫ్లాగ్ మార్చ్ కోఠి, ఇసామియాబజార్, మోతీమార్కెట్, చప్పల్‌బజార్ నుంచి బర్కత్‌పుర లింగంపల్లి చౌరస్తాకు చేరుకుంది. కాచిగూడ ఏసీపీ వై.అనిల్‌కుమార్, సీఐ జ్యోత్స్న ఆధ్వర్యంలో ఈ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య, డీఐ రవికుమార్, అడ్మిన్ ఎస్ఐ హెచ్.నరేష్; ఎస్ఐలు కృష్ణవేణి, భరత్‌కుమార్; శ్రీకాంత్‌ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చిక్కడపల్లి పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

చిక్కడపల్లి: గణేశ్ శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలంటూ చిక్కడపల్లి పోలీసులు బుధవారం రాత్రి పీఎస్ పరిధిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. చిక్కడపల్లి, అశోక్‌నగర్, బాగ్‌లింగంపల్లి, నాగమయ్యకుంట తదితర ప్రాంతాల్లో చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ బి.రాజునాయక్, డీఐ శంకర్ పర్యవేక్షణలో పోలీసులు, స్పెషల్ ఫోర్స్ ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్నారు.


అశోక్‌నగర్‌లో చిక్కడపల్లి పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

కేంద్రంపై పలు సంఘాల నేతల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల, నాయకులు

రాంనగర్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం పత్తి దిగుమతులపై ఉన్న 11 శాతం పన్నును రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్కు వద్ద నిరసన వ్యక్తం చేశారు. పత్తి దిగుమతిపై 50 శాతం పన్ను విధించాలని ఆ సంఘాల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 4 నుంచి గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నేతలు టి.సాగర్, భూపాల్, వెంకట్‌రాములు, వి.ఎస్.రావు, రమేష్, శ్రీకాంత్, సోమన్న, జంగారెడ్డి, మూడ్ శోభన్, ఆంజనేయులు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గో సేవా సదన్‌కు 100 స్టీల్ ప్లేట్ల విరాళం



పర్యావరణ హానీ కలిగించే ప్లాస్టిక్‌ను నిషేధించాలనే సంకల్పంతో బర్కత్‌పురలోని అరుణ ఫొటో స్టూడియో యజమాని నిమ్మల సతీష్ బుధవారం మూసారాంబాగ్ శాలివాహననగర్‌లోని నారాయణీ గో సేవా సదన్‌కు తనవంతు సహాయంగా 100 స్టీల్ ప్లేట్లను అందజేశారు. ప్లాస్టిక్ ప్లేట్‌లో భోజనాలు చేయడం వల్ల కేన్సర్ వ్యాధి వస్తుందని, ఈ నివారణలో భాగంగా స్టీల్ ప్లేట్లను అందిస్తున్నామని సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నారయణీ గోసేవా సదన్ నిర్వాహకులు అమన్‌సోని, డీపీ తివారి, మోహన్‌బాబు, సజ్జన్ డాకా, పవన్ ఆగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. **- రాంనగర్, ఆంధ్రజ్యోతి**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపిదే విజయం

బర్కత్‌పుర, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కమలం జెండా ఎగిరితీరుతుందని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధానకార్యదర్శిగా నియమితులైన ఏడెల్లి అజయ్‌కుమార్‌ను బుధవారం ఆయన నివాసంలో కిషన్‌రెడ్డి సత్కరించి మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజల గుణపాఠం తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థలలో ప్రజలు బీజేపీకి అండగా నిలువనున్నారని ఆ ఫలితాలే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పునరావృతమవుతాయని అన్నారు. గ్రేటర్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అది తేటతెల్లమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా ఆఫీసు కార్యదర్శి మూల రవీందర్‌గౌడ్, కెంచె చంద్రశేఖర్ పాల్గొన్నారు.


ఏడెల్లి అజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

అలయ్ బలయ్‌కి హరియాణా సీఎంకు ఆహ్వానం



ఆక్టోబరు 3న నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరుకావాలని హరియాణా రాష్ట్ర సీఎం నయాబ్‌సింగ్ షైనీని బుధవారం ఆహ్వానిస్తున్న బీజేపీ సీనియర్ నేత, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ **- రాంనగర్, ఆంధ్రజ్యోతి.**

కార్మికశాఖ అధికారుల సంఘం రాష్ట్రస్థాయి కార్యవర్గం ఏకగ్రీవం

చిక్కడపల్లి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కార్మికశాఖ అధికారుల సంఘం రాష్ట్ర స్థాయి నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సెంట్రల్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన కార్మిక శాఖ అధికారులు పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి ఎ.సత్యనారాయణ సమక్షంలో సి.శ్రీరామ్‌రెడ్డి ఎన్నికల అధికారి పర్యవేక్షణలో ఈ ఎన్నికలు జరిగాయి. తెలంగాణ కార్మికశాఖ అధ్యక్షుడిగా హైదరాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్(డీసీఎల్) బి.జాసన్, ప్రధానకార్యదర్శిగా డీసీఎల్ శ్యామ్‌సుందర్‌జాజు, సహ అధ్యక్షులుగా ఎన్.చంద్రశేఖర్‌గౌడ్, కోశాధికారిగా కె.యాదయ్య, ఉపాధ్యక్షుడిగా ఎస్.శ్రీనివాసరావు, సహకార్యదర్శులుగా కె.రవీందర్‌రెడ్డి, ఎ.సత్యనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యనిర్వాహక కార్యదర్శిగా సీహెచ్.వెంకట్‌రెడ్డి, ప్రచారకార్యదర్శిగా కె.వినీల, క్రీడల కార్యదర్శిగా కె.రాజు, కార్యవర్గసభ్యులుగా ఎస్.వెంకటరమణ, జి.ప్రభాకర్, ఎండీ నిజాముద్దీన్, జి.వినోద్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి నూతన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు.


నూతన అధ్యక్షుడు జాసన్ తదితర కమిటీ సభ్యులతో పదవీప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎన్నికల అధికారి

వంద బీసీ కాలేజీ హాస్టల్స్ మంజూరు చేయాలి

రాంనగర్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వంద బీసీ కాలేజీ హాస్టల్స్‌ను మంజూరు చేయాలని, ప్రస్తుతం కొనసాగుతున్న హాస్టల్స్‌లో 20 శాతం అదనపు సీట్లు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఎంపీ ఆర్.కృష్ణయ్య బుధవారం లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బీసీ భవన్‌లో ఆయన విలేకరులకు తెలిపారు. బీసీలకు సరిపడా కాలేజీ హాస్టల్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. నూతనంగా హైదరాబాద్ జిల్లాలో 10 బాలికల, 10 బాలుర హాస్టల్స్ ఏర్పాటు చేయాలని, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, వికారాబాద్, వరంగల్, నల్గొండ, హన్మకొండ, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలో 5 చొప్పున బాలికల, 5 బాలుర హాస్టల్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ అన్యాయంపై మాల ప్రజాప్రతినిధులు స్పందించాలి

నల్లకుంట: రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాస్తూ ఎస్సీ వర్గీకరణ చేస్తూ మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్న నేపథ్యంలో అసెంబ్లీలో నోరుమెదపని మాల ప్రజాప్రతినిధులు మాలద్రోహులుగా నిలిచిపోతారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతిశ్రీకృష్ణ ఆరోపించారు. మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా ఎన్ఏ.విజయ్‌కుమార్‌ను ప్రకటించి, బుధవారం ఆయనకు డా.పబ్బతిశ్రీకృష్ణ నియామక పత్రం అందజేశారు. అనంతరం హైదర్‌గూడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో మాల కుటుంబాలపై దాడులు జరిగినా, ఎస్సీ నిధులు, సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లిస్తున్నా మాలప్రజాప్రతినిధులు అసెంబ్లీలో గళం వినిపించకపోవడం శోచనీయమన్నారు.

రాజకీయ కుట్రతోనే కవిత సస్పెండ్

రాంనగర్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ సస్పెండ్ చేయడం రాజకీయ కుట్రలో భాగమని తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆమె తీసుకునే నిర్ణయాలకు తాము కట్టుబడి పనిచేస్తామన్నారు. బుధవారం బాగ్‌అంబర్‌పేటలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో పోరాడుతామన్నారు.